**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.18-02-2017.**

# <u>దారిదోపిడి కేసులలో ఐదుగురు నిందితులు అరెస్టు</u>

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.18.02.2017న సి.సి.యస్ పోలీసులకు రాబడిన పక్కా సమాచారం మేరకు ముగ్గురు వ్యక్తులను మదురానగర్ రైల్వేస్టేషన్ సమీపంలో మరియు ఇద్దరు వ్యక్తులను రామవరప్పాడు పంటకాలువ వంతెన సమీపంలో అదుపులోనికి తీసుకుని విచారించి వీరు రాత్రిపూట ఒంటరిగా వెళుతున్న వారిపై దారిదోపిడిలు చేస్తునట్లు తేలడంతో వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.7,200/- నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

***<u>మధురానగర్ రైల్వేస్టేషన్ సమీపంలో ముగ్గురు అరెస్టు - రూ. 5, 200 నగదు స్వాదీనం:-</u>***

నిందితులు విజయవాడలోని వివిధ ప్రదేశాలైన కృష్ణలంకకు చెందిన తాడేపల్లి నవీన్ (19) ముత్యాలంపాడు చెందిన మట్టిపల్లి సాయిరాం (20) మరియు మొగల్ రాజపురాని చెందిన పిన్నేటి రోహిత్ నాయుడు (19) వీరు ముగ్గురు స్నేహితులు వీరు రాత్రిసమయాలలో గంజాయి తాగటం మరియు ఇతర జల్సాలకు అలవాటు పడినారు. వీరి జల్సాల కోసం రాత్రి సమయాలలో ఒంటరిగా వెళుతున్న వారిని బెదిరించి వారి వద్ద ఉన్న నగదును తీసుకుని పారిపోయేవారు.

ఈ క్రమంలో వారు గత సంవత్సరం మార్చినెలలో మాచవరం పరిధిలోని మొగల్‌రాజపురం టి.ఎఫ్.ఎల్ క్యాంటీన్ సమీపంలో ఒంటరిగా వెళుతున్న మునగళ్ళ నాగరాజును అడ్డగించి అతన్ని బెదిరించి అతని వద్ద నున్న నగదును తీసుకుని పారిపోయినారు. అంతేకాకుండా వీరు 2014వ సంవత్సరంలో మాచవరం పరిధిలోని కరెన్సి నగర్ బస్టాప్ సమీపంలో మరోక దారిదోపిడి చేసినట్లు విచారణలో తేలింది.

ఈ ముగ్గురు నిందితులను ఈ రోజు అనగా ది.18.02.2017న సి.సి.యస్ పోలీసులకు రాబడిన పక్కా సమాచారం మేరకు ముగ్గురు నిందితులను మదురానగర్ రైల్వేస్టేషన్ సమీపంలో అదుపులోనికి తీసుకుని విచారించి వీరి వద్ద నుండి రూ.5,200/- నగదును స్వాదీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

***<u>రామవరప్పాడు పంటకాలువ సమీపంలో ఇద్దరు అరెస్టు - రూ. 2000/- నగదు స్వాదీనం:-</u>***

నిందితులు విజయవాడలోని వివిధ ప్రదేశాలైన సత్యనారాయణపురంకు చెందిన గాడి భరత్ కుమార్ (20) మరియు దుర్గాపురానికి చెందిన చల్లాఅభిషేక్ (19) వీరు స్నేహితులు వీరు రాత్రిసమయాలలో గంజాయి తాగటం మరియు ఇతర జల్సాలకు అలవాటు పడినారు. వీరి జల్సాల కోసం రాత్రి సమయాలలో ఒంటరిగా వెళుతున్న వారిని బెదిరించి వారి వద్ద ఉన్న నగదును తీసుకుని పారిపోయేవారు. ఈ క్రమంలో వీరు 2015వ సంవత్సరంలో రాత్రి సమయంలో తాడిగడప చిన్నవంతెన సమీపంలో ఒంటరిగా వెళుతున్న గవ్వాశ్రీనును బెదిరించి అతని వద్ద ఉన్న నగదును లాక్కొని పారిపోయారు.

ఈ ఇద్దరు నిందితులను ఈ రోజు అనగా ది.18.02.2017న సి.సి.యస్ పోలీసులకు రాబడిన పక్కా సమాచారం మేరకు ముగ్గురు నిందితులను రామవరప్పాడు పంటకాలువ సమీపంలో అదుపులోనికి తీసుకుని విచారించి వీరి వద్ద నుండి రూ.2,000/- నగదును స్వాదీనం చేసుకుని అరెస్టు చేయడం జరిగింది.

---xx---